క్లుప్తంగా

'బెదిరింపు చర్యలతో ఫిరాయింపులు తగవు'

దేవరుప్పుల: ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతుకలు లేకుండా బీఆర్ఎస్ పరోక్ష బెదిరింపు చర్యలతో నిరంతర కుట్రలు చేస్తూ పార్టీ ఫిరాయింపులు తగవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి విమర్శించారు. అధికార పక్ష వర్గం.. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు, నాయకులను భయాందోళనలకు గురిచేస్తూ బెదిరింపు చర్యలతో ఫిరాయింపులు చేసినా.. చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయలేరన్నారు. ఆయన వెంట నాయకులు పారుపెల్లి శ్రీనివాస్, సజ్జన్, షబ్బీర్, నాగరాజు, రెడ్డిరాజుల రమేష్, సోమనర్సోజీ, యాకస్వామి, మహేందర్ ఉన్నారు.

ఏఎంసీ హమాలీ యూనియన్ నూతన కమిటీ



జనగామ: జనగామ వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండెల్లి రాజు, సెక్రెటరీగా కూరాకుల శ్రీను, కమిటీ సభ్యులుగా మల్లేష్, రాజు, బోయిన యాకయ్య, పుస్తెపు రఘుపతి, భ్యాక్య బిచ్యానాయక్, శింగరయ్య, కాసాని మల్లయ్య, గుగులోత్ రాములు, కాడబోయిన సిద్దులు, యాటపూల సతీష్ తదితరులను ఎన్నుకున్నారు.

కూలిన చెట్టు స్థానంలో మొక్క నాటిన చైర్మన్



చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట అంగడి స్థలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీ వేప చెట్టు కూలిపోయింది. కాగా, మంగళవారం ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కూలిన చెట్టు స్థానంలో మొక్కలు నాటారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, ధర్మకర్తలు కుంచాల సంపత్‌రాజే, జంగిటి కుమార్, రవీందర్‌రెడ్డి, గట్టు చేరాలు, కలకోల పోషయ్య, జీడి ఆనందం, బొట్టు చేరాలు, అశోక్‌పాల్ ఉన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలకు ప్రశంసపత్రం



జనగామ: పట్టణంలోని శ్రీ సాయికృష్ణ నర్సింగ్ హోంలో ఆరోగ్య శ్రీ సేవలకు గాను ప్రభుత్వం మంగళవారం ప్రశంసపత్రం అందించింది. హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ ప్రశంసపత్రం అందుకోగా, వైద్యులు, వైద్య సిబ్బంది ఆయనను సత్కరించారు.

నియామకం

జనగామ రూరల్: జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన బాల్నె నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన పొన్నాల లక్ష్మయ్యకు కృతజ్ఞత తెలిపారు.

విద్యార్థులకు నగదు బహుమతి



జనగామ రూరల్: టెన్త్‌లో ఉత్తమ జీపీఏ సాధించిన పెంబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు చంద్రగిరి బంగారం ట్రస్టు ఆధ్వర్యంలో కోడూరి రవీందర్‌రెడ్డి ఐలాచారి జ్ఞాపకార్థం సాంబేశ్వరాచారి మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు బహుమతి అందజేశారు. 10/10 జీపీఏ సాధించిన బిర్రు అజయ్‌కుమార్‌కు రూ.15,000, 9.5 సాధించిన ఎదునూరి ప్రసన్నకు రూ.8,000, 9.2 జీపీఏ సాధించిన అంబాల రాజేశ్‌కు రూ.4,000 అందజేశారు.

నష్కల్‌లో శాంతి ర్యాలీ

చిల్పూరు: మండలంలోని నష్కల్‌లో మంగళవారం ఫిలోక్సనియా గాస్పల్ సొసైటీ అధ్యక్షుడు కిష్టఫర్‌బొజ్జ ఆధ్వర్యంలో ఐక్యత, శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, ఫాదర్ మైఖేల్ ఉన్నారు.

చేరిక

దేవరుప్పుల : పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షబ్బీర్‌అలీ (కామారెడ్డిగూడెం) మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, సమన్వయకర్తలు ఈదునూరి నర్సింహారెడ్డి, పల్ల సుందర్‌రామిరెడ్డి, జాకీర్, సోమసుందర్, గిరియాదవ్, అర్జున్ తదితరులు ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జనగామ: విద్యాభారతి కాన్సెప్ట్ స్కూల్‌లో..



జనగామ: జెండా ఎగురవేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి



బచ్చన్నపేట: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ విశాలాక్షి తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: స్వాతంత్య్ర వేడుకల్లో ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



చిల్పూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సరిత



స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలతో సందడినెలకొంది. ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీ కార్యాలయాలు, విద్యాలయాల్లో, పురపాలిక తదితరాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మిక, కర్షక రంగాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్య్ర వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంపై జెండా ఆవిష్కరణలో మంత్రి, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు



జనగామ: జిల్లా ఆస్పత్రిలో .. సూపరింటెండెంట్



జనగామ: ఏఎంసీలో .. చైర్మన్ బాల్దె సిద్దిలింగం



జనగామ రూరల్: మండల పరిషత్‌లో.. జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఎంపీపీ కళింగరాజు



జనగామ: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో..



రఘునాథపల్లి: జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మేకల వరలక్ష్మి



జనగామ: మున్సిపల్‌లో.. చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య



లింగాలఘణపురం: తహసీల్దార్ కార్యాలయం వద్ద .. తహసీల్దార్ వినయలత తదితరులు



జనగామ: జాతీయ జెండాకు వందనం చేస్తున్న కౌన్సిలర్ అనిత



పాలకుర్తి: తహసీల్దార్ కార్యాలయంలో..



జనగామ: చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో..



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో..



దేవరుప్పుల: తహసీల్దార్ కార్యాలయం వద్ద.. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీపీ సావిత్రి



జనగామ: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల క్యాంపు కార్యాలయం వద్ద..



జనగామ: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



నర్మెటలో.. ఎంపీపీ తేజావత్ గోవర్ధన్



జనగామ: సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో.. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్



జనగామ: జెండాకు వందనం చేస్తున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప



కొడకండ్ల: మసీద్ వద్ద ఇస్లాంపుర యూత్ ఆధ్వర్యంలో వేడుకలు



తరిగొప్పుల: మహనీయుల వేషధారణలో విద్యార్థులు



జనగామ: జెండా ఎగురవేస్తున్న బాయిల్డ్ రైస్ అసోసియేషన్ అధ్యక్షుడు పజ్జూరి జయహరి



జనగామ: సీజేఐటీలో జెండాను ఎగురవేస్తున్న కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి



జఫర్‌గఢ్‌లో..



జనగామ: స్వాతంత్య్ర వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్ తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్డీఓ కార్యాలయంలో.. ఆర్డీఓ వాసం రామ్మూర్తి తదితరులు



జనగామ: పార్టీ కార్యాలయం వద్ద.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ కార్యాలయం వద్ద.. రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్

గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి కృషి



గొర్రెల యూనిట్లను అందజేస్తున్న ఎంపీపీ

తరిగొప్పుల: గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్, సర్పంచ్ దామెర ప్రభుదాస్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అక్కరాజుపల్లి, పోతారం గ్రామాలకు చెందిన సుంకరి రఘుపతి, బూస పోచమ్మ, బత్తుల ఆంజనేయులుకు రెండో విడతలో భాగంగా మంజూరైన గొర్రెల యూనిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గొర్రెల పెంపకం వృత్తిగా జీవనం సాగిస్తున్న గొల్ల కురుమలు ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి సాధించాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ ఈ పథకానికి రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మండల పశు వైద్యాధికారి ప్రియాంక, మంద చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

'పోచంపల్లి' జన్మదిన వేడుకలు

నర్మెట: వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని ఆగాపేటలో ఎంపీటీసీ ఏర్పుల చైతన్య హెబ్బేజర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. వైస్ ఎంపీపీ ఆగిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సుధాకర్, లక్ష్మి విజయ ప్రతాప్, శంకర్ నాయక్, శ్రీనివాస్, అనితా మంగసీయ, పావని, స్వేతా కిషన్, ఎంపీటీసీలు యాదమ్మ రామస్వామి, లక్ష్మీ సిద్దయ్య, లలితా సోమ్లా నాయక్ నాయకులు గోవర్ధన్, సాల్మన్ రెడ్డి, మల్లేషం పాల్గొన్నారు.




నర్మెట: కేక్ కట్‌చేసి పంపిణీ చేస్తున్న నాయకులు

సర్పంచ్ ఆధ్వర్యంలో..

జనగామ రూరల్: ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సర్పంచ్ శివరాత్రి స్వప్నరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ బాలస్వామి, కోర్ర కాల్‌రాం, పర్శారములు, తిరుపతి పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తేవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

దేవరుప్పుల: శారీరక, మానసిక ఉల్లాసంతోపాటు స్నేహపూరిత పోటీతత్వం పెంచే గ్రామీణ క్రీడలకు యువత పూర్వ వైభవం తేవాలని సర్పంచ్ ఆకవరం సృజనా పెద్దారెడ్డి సూచించారు. మంగళవారం పెద్దమడూరులో ఆదర్శ యువమండలి సభ్యుల స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువత భవిష్యత్ ఆలోచించి క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని, ఇలాంటి మైదానాల్లో విరివిగా క్రీడలు నిర్వహించి స్ఫూర్తిగా నిలువాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, ఆదర్శ యువమండలి అధ్యక్షులు చంద్రగిరి సంపత్, మాజీ అధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, నల్ల ఉమేష్, నాయకపు శ్రీనుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

'బాలయేసు' విద్యార్థుల పరేడ్



దేవరుప్పుల: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో బాలయేసు హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి విద్యాజ్యోతి సంస్థ స్టేషన్‌ఘన్‌పూర్ డైరెక్టర్ ఫాదర్ థామస్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకొని కన్న తల్లిదండ్రుల కలల సాకారంతోపాటు దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు విద్యయే కీలకమన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో మళ్లీ విజయం

చిల్పూరు: ప్రజలు, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం ఉదయం చిల్పూరు ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీధర్ రావు, ఈఓ లక్ష్మీప్రసన్న, ఎంపీపీ సరితబాలరాజు, పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్, మాజీ చైర్మన మూల నాగరాజు, కలకోల రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

సంతాపం

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన శకుంతల మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్యలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివదేహం వద్ద సంతాపం తెలిపారు. మారేపల్లి కిషన్‌రెడ్డి, పింగిళి పుల్లారెడ్డి, మచ్చ రమేష్, డీలరు మల్లయ్య ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

జనగామ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి స్వీపర్లు వినతి పత్రం అందజేశారు. అంజయ్య, నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న దాదాపు 40 మంది కార్మికులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నూతన దుస్తులు (యూనిఫాంలు) మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఈఓ ఏదునూరి సత్యనారాయణ, ఎంపీటీసీ నర్సింహులు పాల్గొన్నారు.

బ్యాగులు..

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన నల్లనాగుల వెంకటాచారి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని బండనాగారం, లక్ష్మాపూర్, కట్కూర్, వీఎస్ఆర్ నగర్ గ్రామాల పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

చిల్పూరు: నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సరస్వతిని మంగళవారం ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్ రావుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీటీ విమల, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఉపాధి ఏపీఓ మోహన్‌రావు ఉన్నారు.

ఎస్సై అభ్యర్థికి..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన సోని ఇటీవల వెలువడిన ఎస్సై ఫలితాల్లో ఎంపిక కావడంతో ఆమెను సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ శాలువాతో సన్మానించారు.

ద్విచక్ర వాహనం దహనం

రఘునాథపల్లి: గుర్తుతెలియని దుండగులు ఓ ద్విచక్రవాహనాన్ని దహనం చేసిన సంఘటన మండలంలోని కంచనపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొంగళ్ల కుమార్ తన బైకును ఇంటి ఎదుట నిలిపి కుటుంబసభ్యులతో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని దుండగులు బైకుపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. మంటల దాటికి బైకు పూర్తిగా కాలిపోవడటంతో పాటు ఇంటి అద్దాలు పగిలి కిటికీలు, విద్యుత్ వైర్లకు అంటుకున్నాయి. మంటలను గుర్తించిన కుమార్ ఇరుగు పొరుగు వారిని పిలిచేసరికి దుండగులు పరారయ్యారు. మంటలను ఆర్పి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలికి చేరుకొని దహనమైన బైకును పరిశీలించారు. గిట్టని వారే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లుగా పోలీసులు బావిస్తున్నారు. బాధితుడు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

పాలకుర్తి టౌన్: ఈనెల 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే బామ్‌సెఫ్ రాష్ట్ర 10వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో మహాసభ కరపత్రాలను రాష్ట్ర నాయకుడు డాక్టర్ నరేందర్ పవార్ తదితరులు ఆవిష్కరించారు.

జయప్రదం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభకు భవన నిర్మాణ రంగ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర కార్యదర్శి తాటికొండ మధు కోరారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని బీఎస్ఆర్‌కేఎస్ భవనంలో మంగళవారం ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు.

పాలకుర్తిలో ఫ్రీడం వాక్

పాలకుర్తి: పాలకుర్తిలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించిన అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఫ్రీడం వాక్‌ను చేపట్టారు. వాకింగ్ చేస్తూ అందరిని కలిసి ప్రచారం నిర్వహించారు.